COMMISSIONER OF COLLEGIATE EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH
GOVERNMENT DEGREE COLLEGE – RAJAMPETA



ANNAMAYYA DT.

# NEWS LETTER

JANUARY
2026

GOVERNMENT DEGREE COLLEGE
RAJAMPETA

NEWS LETTER **TELUGU**FOR THE MONTH OF JANUARY-2026

“NEWS PAPERS ARE THE WORLD’S MIRRORS”



## డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్




**కళాశాల అధ్యాపక సిబ్బంది**

# విషయ సూచిక

| సంపాదక వర్గం | నెల<br>జనవరి | సంవత్సరం<br>2026 |
|---|---|---|
| డా.బి.పురుషోత్తం,<br>ప్రిన్సిపాల్,<br>ప్రధాన సంపాదకులు.<br><br>యమ్.జయచంద్ర బాబు,<br>IQAC కోఆర్డినేటర్, గణితం ఉపన్యాసకులు.<br><br>శ్రీ చాన్ బాష,<br>ఆంగ్లోపన్యాసకులు,<br>ఆంగ్ల సంచిక సంపాదకులు.<br><br>శ్రీ బి.నాగరాజ,<br>అధ్యాపకులు, తెలుగు విభాగం.<br>తెలుగు సంచిక సంపాదకులు.<br><br>శ్రీ నరేష్ బెహేరా,<br>అధ్యాపకులు, కంప్యూటర్ విభాగం,<br>శిరీష 1st BCom(C.A.)<br>విద్యార్థి కన్వీనర్ | **Contents** | **Page No:** |
| | **1.సిబ్బంది విజయాలు<br>(అవార్డులు మరియు విజయాలు)** | 5 |
| | **2.విద్యార్థుల విజయాలు<br>(అవార్డులు మరియు విజయాలు)** | - |
| | **3.ప్రజా సంబంధ విశేషాలు<br>(తరగతి యేతర)** | 6 |
| | **4.విషయ విభాగ వార్తలు** | 16 |
| | **5.క్రీడలు మరియు NCC సంబంధ కార్యకలాపాలు** | 18 |
| | **6. పత్రికా ప్రచురణ వార్తలు** | 19 |
| | **7.సాహిత్య విభాగం** | 23 |

## జనవరి 2026 నెలలో జరిగే అన్ని ఈవెంట్ల గురించి ప్రిన్సిపాల్ సంక్షిప్త అవలోకనం




డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్

**ప్రిన్సిపాల్ డెస్క్ నుండి (అన్ని ఈవెంట్ ల సంక్షిప్త అవలోకనం) :**

**జనవరి** నెలలో మా కళాశాల పాఠ్యాంశాలలో ప్రగతిశీలత, పాఠ్యేతర అంశాల పట్ల విస్తృతమైన కృషికి, కళాశాల అభివృద్ధికి నేను మా సిబ్బంది ప్రతినెలా సానుకూలంగా ఆలోచిస్తామని ఆశిస్తున్నాను. సిబ్బంది మరియు విద్యార్థులు సాధించిన విజయాలు ఈ న్యూస్ లెటర్ ఎడిషన్ లో చేర్చబడ్డాయి.

| **జనవరి –3** | **జనవరి – 5** |
|---|---|
|   |   |
| **సావిత్రిబాయి పూలే జయంతి** | **జాతీయ బాలికా దినోత్సవం** |

# సిబ్బంది విజయాలు

## (అవార్డులు మరియు విజయాలు)

**05-01-2026 కాంప్టే లో ట్రైనింగ్ కు హాజరైనకంప్యూటర్ లెక్చరర్ బెహేరా గారు**




కళాశాలలో కంప్యూటర్ అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న పి.నరేష్ బెహేరా గారు నాగ్ పూర్ లో జరిగే యన్.సి.సి. ట్రైనింగ్ క్యాంప్ కాంప్టే కు హాజరయ్యారు. ఇక్కడ ఈయన మూడు నెలలపాటు శిక్షణ పొందనున్నారు. ఇదివరకు అయన కళాశాలలో యన్.యస్.యస్. కేర్ టేకర్ గా సంవత్సరం పాటు విధులు నిర్వహించారు. అయన ట్రైనింగ్ కు హాజరైన సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు మరియు కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ప్రజాసంబంధ విశేషాలు మరియు తరగతి యేతర

## 01-01-2026ప్రిన్సిపాల్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది



ప్రిన్సిపాల్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది






2026 నూతన సంవత్సరం సందర్భంగా కళాశాలలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ యన్.వెంకట నరసయ్య గారు ప్రిన్సిపాల్ గారి నోరు తీపి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆరోగ్య, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని వారు అభిలషించారు.

## స్థానిక నాయకులకు శుభాకాంక్షలు ప్రిన్సిపాల్ గారు మరియు సిబ్బంది




రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జి జగన్మోహన్ రాజు గారికి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రిన్సిపాల్ గారు



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు మాజీ యం.యల్.సి. బత్యాల చెంగల్రాయుడు గారికి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రిన్సిపాల్ గారు

## 05-01-2026 రెండవ విడత ఇంటర్నల్ పరీక్షల నిర్వహణ







2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి సెమిస్టర్ విద్యార్థులకు జనవరి 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు రెండవ విడత ఇంటర్నల్ పరీక్షలు జరిగాయి.ఈ సందర్భంగా అధ్యాపక సిబ్బంది పరీక్షా విధులు చక్కగా నిర్వహించారు.






## 08-01-2026 అడ్మిషన్ కాంపెయిన్ నిర్వహణ






త్వరలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనుండడంతో విద్యార్థులకు డిగ్రీ కోర్సులపై అవగాహన కలిగించుటకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ కాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమణ రాజు గారు సిబ్బందిని విద్యార్థులకు పరిచయం చేస్తూ కోర్సుల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ కె.వెంకట నరసయ్య గారు, యస్.చాన్ బాషా గారు, వి.పార్వతి గారు, బి.నాగరాజ గారు,యస్.సుబ్బ నరసింహులు గారు తదితరులు విద్యార్థులకు కోర్సుల పట్ల అవగాహన కలిగించారు. ఈ అవకాశం కలిగించునందుకు వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్య గారు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణ రాజు గారికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 09-01-2025 సంక్రాంతి సంబరాల వేళ ప్రిన్సిపాల్ గారితో విద్యార్థి ఆత్మీయ ఛాయా చిత్రం



**ప్రిన్సిపాల్ గారితో విద్యార్థి ఆత్మీయ ఛాయా చిత్రం**

సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకుని కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలలో మతాలకు అతీతంగా అందరు విద్యార్థులు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది సంప్రదాయ దుస్తులలో ఈ వేడుకలకు హాజరయ్యారు. స్త్రీ, పురుష భేదం లేకుండా విద్యార్థులు అందరూ కళాశాల ఆవరణలో ముగ్గులు వేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఎండు కట్టెలు సేకరించి భోగిమంటలు వేసి ఆనదించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తం గారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను గురించి తెలియజేశారు. పంటలు బాగా పండి ఇంటికి ధాన్యం తెచ్చుకున్న శుభ సందర్భంగా ఆనందంతో ఈ పండుగ జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారతా సమితి విభాగం అద్వర్యంలో జరిగింది.

## ❖ ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలు







ముగ్గులతో కళాశాల ఆవరణను అలంకరిస్తున్న దృశ్యం





భోగిమంటలను ఆస్వాదిస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు





సరదాగా ఫోటోలు దిగుతున్న విద్యార్థులు

## 22-01-2026 వేగం కంటే ప్రాణం ఎంతో విలువైనది







వేగం కంటే ప్రాణం ఎంతో విలువైనది అని రాజంపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. 37వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా జనవరి 22వ తేది గురువారం ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి యువత వాహనాలపై మోజుతో కొత్త రకం వాహనాలు కొని అజాగ్రత్తగా నడుపుతూ ప్రణాల మీదకు తెచ్చుకుంటున్నారనిపేర్కొన్నారు. 16 సంవత్సరాలు దాటినవారు లెర్నింగ్ లైసెన్సు తీసుకోవచ్చునని, 18 సంవత్సరాలు పూర్తి కాగానే డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవచ్చని కావున లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని అలా నడపడం చట్ట రీత్యా నేరం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ విద్యార్థులు వాహనాలు నడపడంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు సిబ్బంది డా.యన్.చంద్రమోహన్ గారు పాల్గొన్నారు.

## 22-01-2026 నా భారత్ – నా ఓటు కార్యక్రమం నిర్వహణ




జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నా భారత్ – నా ఓటు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రెవెన్యూశాఖ మరియు కళాశాల అధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ మరియు వ్యాస రచన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.







## 25-01-2026 సబ్ కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు

ఈ సందర్భంగా నా భారత్ - నా ఓటు కార్యక్రమంలో నిర్వహించిన పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు స్థానిక సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రీమతి హెచ్.యస్.భావన, IAS బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన పోటీలో మొదటి సంవత్సరం బియస్సీ కి చెందిన యస్. మదీహ మొదటి స్థానం పొందగా మొదటి సంవత్సరం బి.ఎ. కి చెందిన బి.సౌజన్య, రెండవ సంవత్సరం బియస్సీ కి చెందిన సి.రేణుక లు ద్వితీయ, తృతీయ స్థానాలను పొందారు. ఉపన్యాస పోటీలో మొదటి సంవత్సరం బి.ఎ. కి చెందిన కే.పవన్ మొదటి స్థానం పొందగా మొదటి సంవత్సరం బియస్సీ కి చెందిన యస్.మదీహ, రెండవ సంవత్సరం బికామ్ కి చెందిన యం.మహేష్ లు ద్వితీయ, తృతీయ స్థానాలను పొందారు. ఈ విద్యార్థులను ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు అభినందించారు.








**రిపబ్లిక్ డే కార్యక్రమాలను తిలకించడానికి వచ్చావా... అతిథీ....!**

## 26-01-2026 ఘనంగా గణతంత్ర వేడుకలు







కళాశాలలో జనవరి 26వ తేది గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ
సందర్భంగా ప్రిన్సిపాల్ డా.ప్రిన్సిపాల్ విద్యార్థులను, సిబ్బందిని ఉద్దేశించి
మాట్లాడారు. ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద రాజ్యాంగం ప్రజాస్వామ్య
రాజ్యమని పేర్కొన్నారు. వివిధ భాషా సంస మతాలు, కులాలు కలిగిన
దేశమని, అయినా కూడా పౌరపౌచ్చాలు రా అందరికీ సామాన
హక్కులని రాజ్యాంగం కల్పిస్తుందని పేర్కొన రాజ్యాంగ
నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ను అయన గు త్సవం
సందర్భంగా కళాశాలలో నిర్వహించిన పలు వి ద్యార్థులకు అయన
మరియు వైస్ ప్రిన్సిపాల్ వేంకట నరసయ్య గారు బ అందజేశారు.






## 29-01-2026 నైపుణ్యకోర్సులపై APSSDC బృందం అవగాహనా కార్యక్రమం







ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ రాజంపేట బృందం జనవరి 29వ తేది గురువారం  కళాశాలలో నైపుణ్య కోర్సుల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం యువతకు అవసరమైన నైపుణ్య కోర్సులను ప్రవేశ పెడుతున్నదని కావున యువత ఈ కోర్సుల ద్వారా నైపుణ్యాలను అలవరచుకుని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం కెమిస్ట్రీ అధ్యాపకులు కృష్ణమూర్తి గారి అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది సి.హెచ్.భాస్కరరావు, వి.మస్తాన్ వలి, బి.సుజాత గారు, వి.మాలతి గారు, యస్.సుబ్బ నరసింహులు గారు తదితరులు పాల్గొన్నారు.







## 31-01-2026 RTIH పై అవగాహనా కార్యక్రమం



రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH) గురించి అధ్యాపకులు కృష్ణమూర్తి విద్యార్థులకు వివరించారు. దీనిని 2025 ఆగష్టు 20న ప్రారంభించారు. దీని ద్వారా ప్రతి సంవత్సరం ఒక లక్ష ఉద్యోగాలను 20 వేల స్టార్టప్ లు సృష్టించే లక్ష్యంతో దీనిని ప్రారంభించారు. యువతకు అవసరమైన సాంకేతికతను దీని ద్వారా అందిచానున్నారు.

# 4.విషయ విభాగ వార్తలు

## (విషయ విభాగ కార్యకలాపాలు)

### 0301-2026 సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహణ











సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా సాధికారతా విభాగం కోఆర్డినేటర్ వి.పార్వతి గారి అధ్వర్యంలో కళాశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది బి.నాగరాజ, జె.రవీంద్ర బాబు, యస్.సుబ్బనరసింహ గారు తదితరులు పాల్గొన్నారు.





## 05-01-2026 జువాలజీ విభాగం చే అథితి ఉపన్యాసం




జువాలజీ విభాగం అధ్వర్యంలో కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. కళాశాలకు చెందిన జువాలజీ అధ్యాపకులు డా.యన్. చంద్రమోహన్ గారు డిశంబరు 22వ తేదీ అతిథి ఉపన్యాసకుడిగా కోడూరు డిగ్రీ కళాశాలలో ఎంబ్రియాలజి అనే అంశంపై ఉపన్యసించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.భాస్కర్ రెడ్డి మరియు విద్యార్థులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 28-01-2026 జువాలజీ విభాగం చే అథితి ఉపన్యాసం

జువాలజీ విభాగం అధ్వర్యంలో కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. కళాశాలకు చెందిన జువాలజీ అధ్యాపకులు డా.యన్. చంద్రమోహన్ గారు డిశంబరు 22వ తేదీ అతిథి ఉపన్యాసకుడిగా కోడూరు డిగ్రీ కళాశాలలో అనిమల్ ఫిజియాలజీ అనే అంశంపై ఉపన్యసించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.భాస్కర్ రెడ్డి మరియు విద్యార్థులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# 5.క్రీడలు మరియు యస్.సి.సి., యస్.యస్.యస్. కార్యకలాపాలు

## సమతుల పోషకాహారం శారీరక పెరుగుదలకు దోహదం చేస్తుంది





సమతుల పోషకాహారం శారీరక పెరుగుదలకు దోహదం చేస్తుందని జువాలజీ అధ్యాపకులు డా. యన్.చంద్రమోహన్ పేర్కొన్నారు. యన్.యస్.యస్. యూనిట్ అధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు పోషకాహారం పై అవగాహన అనే కార్యక్రమంలో అయన ఈ విషయం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎలాంటి ఆహారం తీసుకుంటే శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారో వారు తెలుయజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు ఆహార నియమాలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ కె.వేంకట నరసయ్య గారు మరియు బి.నాగరాజ గారు పాల్గొన్నారు.

# 7.పత్రికా ప్రచురణ వార్తలు

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత.





నందలూరు రిపోర్టర్ డాక్టర్ వి డేవిడ్ (న్యాయం న్యూస్ ) జనవరి 04 : రాజంపేట స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగము 2 ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరిగే ప్రత్యేక శిబిరంలో భాగముగా రెండవ రోజు మిట్టమీద పల్లె ప్రభుత్వ పాఠశాల నందు స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జాతీయ సేవా పథకం విభాగము రెండు అధికారి డాక్టర్ ఎల్ రాజమోహన్ రెడ్డి తెలిపారు. ఈరోజు విద్యార్థులు పాఠశాల ఆవరణములో ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను, రాళ్లను తొలగించి, గుంతలను పూడ్చి, శుభ్రము చేశారు. ఈ సందర్భంగా విభాగము 1 అధికారి,వెంకట నర్సయ్య మాట్లాడుతూ సామాజిక పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమాల్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి

సూచించారు. కార్యక్రమంలో హెల్పింగ్మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్ సిద్దిక్, సభ్యులు అర్షియా, అక్బర్, సలీం, పవన్ పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతో ఆరోగ్య సమస్యలు దూరం

రాజంపేట టౌన్ : పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్య సమస్యలు దూరం కాగలవని ఎన్ఎస్ఎస్–2 విభాగం అధికారి డాక్టర్ ఎల్.రాజమోహన్ రెడ్డి తెలిపారు. మండలంలోని మిట్టమీదపల్లెలో ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో భాగంగా సోమవారం పరిసరాల శుభ్రతపై ప్రజలకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. తొలుత ర్యాలీని రాజమోహన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత శీతాకాలంలో దోమల వ్యాప్తి అధికంగా ఉంటుందని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమలు వెంటనే వ్యాపిస్తాయన్నారు. దోమ కాటు వల్ల మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకే ప్రమాదం ఉందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో మరో మూడు రోజుల పాటు మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

3RR NEWS 3RR న్యూస్
@3RRNEWS7
Ph:9951339223 | 05-01-2026 | ఆంధ్రప్రదేశ్ Ph:9182659545




## ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం... మిట్టమీదపల్లెలో ఎన్ఎస్ఎస్ అవగాహన ర్యాలీ

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం–2 ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజున మిట్టమీదపల్లె గ్రామంలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించే ర్యాలీని నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎన్ఎస్ఎస్ విభాగం–2 అధికారి డాక్టర్ ఎల్. రాజమోహన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగం–1 అధికారి వెంకట నర్సయ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని, చిన్న సమస్యను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సమయానికి చికిత్స తీసుకోవడం ద్వారా అనేక రకాల అనారోగ్యాలను నివారించవచ్చని ఆయన తెలిపారు.ర్యాలీ అనంతరం విద్యార్థులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. సాధారణ వ్యాధులు, పరిశుభ్రత, పోషకాహారం, వ్యాయామం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యానికి సంబంధించిన అపోహలను నివృత్తి చేశారు.

ముఖ్యంగా స్వచ్ఛత పాటించడం, తాగునీటి శుద్ధి, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజలకు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమాల్ బాషా పాల్గొని విద్యార్థులను అభినందించారు. గ్రామస్థుల నుంచి కూడా మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెరగడంతో పాటు, గ్రామీణ ప్రజలకు ఉపయోగకరమైన సమాచారాన్ని చేరవేయడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచిందని తెలిపారు.



## ఆరోగ్యం మీద ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి




నందలూరు రిపోర్టర్ డాక్టర్ వి డేవిడ్ (న్యాయం న్యూస్ ) జనవరి 05 : రాజంపేట స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగము 2 ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరిగే ప్రత్యేక శిబిరంలో భాగముగా మూడవ రోజు మిట్టమీద పల్లె నందు ఆరోగ్యము మీద ప్రజలకు అవగాహన ర్యాలీని నిర్వహించినట్లు జాతీయ సేవా పథకం విభాగము రెండు అధికారి డాక్టర్ ఎల్ రాజమోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విభాగము 1 అధికారి శ్రీ వెంకట నర్సయ్య మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యము పట్ల శ్రద్ధ వహించాలని , ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడినప్పుడు త్వరగా డాక్టర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య సమస్యలను గురించి తెలుసుకొని వారి అపోహలను నివృతం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమాల్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాక్షి

## పరిసరాల శుభ్రతతో ఆరోగ్య సమస్యలు దూరం

**రాజంపేట టౌన్:** పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్య సమస్యలు దూరం కాగలవని ఎన్ఎస్ఎస్–2 విభాగం అధికారి డాక్టర్ ఎల్.రాజమోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మిట్టమీదపల్లెలో ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో భాగంగా సోమవారం పరిసరాల శుభ్రతపై ప్రజలకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. తొలుత ర్యాలీని రాజమోహన్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత శీతాకాలంలో దోమల వ్యాప్తి అధికంగా ఉంటుందని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమలు వెంటనే వ్యాపిస్తాయన్నారు. దోమ కాటు వల్ల మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకే ప్రమాదం ఉందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో భాగంగా మిట్టమీదపల్లె గ్రామంలో మరో మూడు రోజుల పాటు మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మిట్టమీదపల్లె ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జమాల్‌బాషా పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

06/01/2026 | Rajampeta | Page : 9
Source : https://epaper.sakshi.com/

## ఆరోగ్యం మీద ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి




రాజంపేట (అంతరాత్మ ప్రతినిధి) రాజంపేట పట్టణశీలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగము 2 ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరిగే ప్రత్యేక శిబిరంలో భాగముగా మూడవ రోజు మిట్టమీద పల్లె నందు ఆరోగ్యము మీద ప్రజలకు అవగాహన ర్యాలీని నిర్వహించినట్లు జాతీయ సేవా పథకం విభాగము రెండ వ అధికారి డాక్టర్ ఎల్ రాజమోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విభాగము 1 అధికారి వెంకట నర్సయ్య మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యము పట్ల శ్రద్ధ వహించాలని , ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడినప్పుడు త్వరగా డాక్టర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య సమస్యలను గురించి తెలుసుకొని వారి అపోహలను నివృతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమాల్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి




**కడప జిల్లా జనవరి 05 (నవ్యంధ్ర వార్త పత్రిక )**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగము 2ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజు సోమవారం మిట్టమీదపల్లెలో ఆరోగ్యం న ప్రజలకు అవగాహన ర్యాలీని నిర్వహించి జాతీయ సేవా పథ విభాగాపు రెండవ అధికారి డాక్టర్ ఎల్ రాజమోహన్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా విభాగము 1 అధికారి వెంకట నర్సయ్య మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని , ఏదైనా ఆరోగ్య సమస్యలను త్వరగా వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వారి అపోహలను నివృతం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమాల్ బాషా, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం




రాజంపేట (అంతరాత్మ ప్రతినిధి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజంపేటకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో మిట్టమీద పల్లె నందు ఏర్పాటుచేసిన వారం రోజులపాటు జరిగే ప్రత్యేక శిబిరంలో భాగంగా 4 వ రోజు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని స్థానిక అగర్వాల్ ఐ హాస్పిటల్ సిబ్బంది సహాయంతో ఏర్పాటు చేయడం జరిగిందని జాతీయ సేవా పథకం విభాగము 2 అధికారి డాక్టర్ యల్ రాజమోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ఎస్ఎస్ విభాగము1 ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ వెంకట నరసయ్య మాట్లాడుతూ మన శరీరంలో అత్యంత ప్రధానమైనవి నేత్రాలు అని, వాటికి ఏ చిన్న సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు పరీక్ష చేయించుకోవాలని, కళ్ళకు ఎలాంటి గాయాలు కాకుండా చూసుకోవాలని, ముఖ్యంగా ఊబకాయం రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఊబకాయం మధుమేహానికి దారితీస్తుందని ఫలితంగా నేత్రాలు దెబ్బతిని చూపు తగ్గిపోతుందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నేత్ర పరీక్షలను చేయించుకోవడం జరిగింది.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం



నందలూరు రిపోర్టర్ డాక్టర్ వి డేవిడ్(న్యాయం న్యూస్ ) జనవరి 06 : రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజంపేటకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో మిట్టమీద పల్లె నందు ఏర్పాటుచేసిన వారం రోజులపాటు జరిగే ప్రత్యేక శిబిరంలో భాగంగా 4 వ రోజు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని స్థానిక అగర్వాల్ ఐ హాస్పిటల్ సిబ్బంది సహాయంతో ఏర్పాటు చేయడం జరిగిందని జాతీయ సేవా పథకం విభాగము 2 అధికారి డాక్టర్ యల్ రాజమోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ఎస్ఎస్ విభాగము1 ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ వెంకట నరసయ్య, మాట్లాడుతూ మన శరీరంలో అత్యంత ప్రధానమైనవి నేత్రాలు అని, వాటికి ఏ చిన్న సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు పరీక్ష చేయించుకోవాలని, కళ్ళకు ఎలాంటి గాయాలు కాకుండా చూసుకోవాలని, ముఖ్యంగా ఊబకాయం రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఊబకాయం మధుమేహానికి దారితీస్తుందని ఫలితంగా నేత్రాలు దెబ్బతిని చూపు తగ్గిపోతుందని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు అలానే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నేత్ర పరీక్షలను చేయించుకోవడం జరిగింది.

www.tharanam.net

తరణం

Main Edition / 08 Jan 26

తరణం 08/01/2026 | Page No: 8 tharanam.net

# ప్రకృతి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



రాజంపేట.జనవరి. 7.జి.వి.వి.ఆర్.. రాయులు (తరణం ప్రతినిధి)

ప్రకృతి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జాతీయ సేవా పథకం విభాగం 2 అధికారి డాక్టర్ రాజమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగము 2 ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరిగే ప్రత్యేక శిబిరంలో భాగముగా ఐదవరోజు మిట్టమీదిపల్లె ప్రభుత్వ పాఠశాల నందు వివిధ రకాల మొక్కలను, ప్రధానంగా కానుగ, బాదం, వేప, మొదలైన ఆయుర్వేద మొక్కలను నాటడం జరిగినదని జాతీయ సేవా పథకము విభాగము 2 అధికారి డాక్టర్ ఎల్ రాజమోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం రాష్ట్ర అధికారి డాక్టర్ ఎం సుధాకర్, యోగివేమన విశ్వవిద్యాలయ సమన్వయకర్త ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, యూనివర్సిటీ వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రాజగోపాల్ రెడ్డి చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవాభావము కలగాలని సమాజమునకు సేవ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగము1. వెంకట నరసయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి పర్యావరణ కాలుష్యమును తగ్గించాలి అంటే ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. అయితే వృక్ష సంపద బాగా ఉంటుందో ఆ ప్రాంతం కాలుష్యరహితంగానూ మరియు చల్లగాను, ఆహ్లాదకరంగా ఉంటూ ప్రకృతి సమతుల్యంగా ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమాల్ బాషా మాట్లాడుతూ ఈరోజు నాటినటువంటి ఈ చెట్లను జంతువులు మరియు పక్షుల నుండి కాపాడే వాటిని పెద్ద వృక్షములుగా తయారు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహా అధ్యాపకులు వెంకటరమణ, వాలింటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత







కడప జిల్లా జనవరి 07 (నవ్యంధ్ర వార్త పత్రిక )

రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగము 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవరోజు మిట్టమీదపల్లి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం వివిధ రకాల మొక్కలు కానుగ,బాదం, వేప,అయుర్వేద మొక్కలను నాటామని జాతీయ సేవాపథకం విభాగం 2 అధికారి డాక్టర్ ఎల్ రాజమోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం రాష్ట్ర అధికారి డాక్టర్ ఎం సుధాకర్, యోగివేమన విశ్వవిద్యాలయ సమన్వయకర్త ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, యూనివర్సిటీ వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రాజగోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవాభావం కలిగి ఉండి,సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగము1 వెంకట నరసయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటిపర్యావరణ కాలుష్యం తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేస్తూ, ఎ ప్రాంతంలో వృక్ష సంపద బాగా ఉంటుందో ఆ ప్రాంతం కాలుష్య రహితంగా ఉండి చల్లగా,ఆహ్లాదకరంగా ఉంటూ ప్రకృతి సమతుల్యంగా ఉంటుందన్నారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమాల్ బాషా మాట్లాడుతూ చెట్లను జంతువులు,పక్షుల నుండి కాపాడి పెద్ద వృక్షములుగా తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహా అధ్యాపకులు వెంకటరమణ, వాలింటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య విభాగం

## అమ్మా నీకు వందనం

రచన: **యస్.మదీహా**

**BSc (Maths Minor)**

అమ్మ అనే పదం చాలా గొప్పది. ప్రతి మనిషి పుట్టిన తరువాత పలికే మొదటి పదం అమ్మ(1). మన జీవితంలో మొదటగా చూసే వెన్నెల వెలుగు ముఖం అమ్మది. మనం చవి(రుచి) చూసే తొలి ప్రేమ అమ్మది. ఆకాశం కంటే విశాలమైనది అమ్మ ప్రేమ. అమ్మ మనసు సముద్రం కంటే లోతైనది. అమ్మ లాలి పాట కోయిల పాటకంటే మధురమైనది అమ్మమాట తేనె కంటే తియ్యనైనది. అమ్మ మమతానురాగాలు, ఆమె త్యాగాలు మాటల్లో కనిపించక పోయినా వాటి ప్రభావం అనంతమైనది. **అమ్మ అంటేనే ఓర్పు, ఓర్పు అంటేనే అమ్మ**. ప్రేమ, సహనం, ధైర్యం, నమ్మకంతో పిల్లల భవిష్యత్తు మలిచే ప్రతి తల్లికి ఈ చిన్న కథ అంకితం.

అనగనగా ఒక ఊరిలో రాము అనే ఒక అబ్బాయి ఉండేవాడు. రాము ఎప్పుడు బద్దకంతో ఉండేవాడు. చదువుపై ఆసక్తి చూపించేవాడు కాదు. జీవితంలో అసంతృప్తిగా ఉండేవాడు. పరీక్షల్లో ఫెయిల్ అయితే తన తప్పులను అంగీకరించకుండా తన విధిని, తన గురువులను, కుటుంబాన్ని నిందించి తప్పు పట్టేవాడు. విజయం అదృష్టవంతులకే దక్కుతుందని రాము నమ్మేవారు.




ఇలా ఒకరోజు తను ఒక ముఖ్యమైన పరీక్షలో ఫెయిల్ అయ్యడు. తన తల్లి ప్రతి రోజు ఉదయం తొందరగా లేచి ఇంటి పనులు చేసి, తనని పాఠశాలకు పంపించేది. రాముకు తనపై నమ్మకం లేకపోయిన అమ్మ మాత్రం రాము పై గట్టి నమ్మకం పెట్టుకుంది. తన కోసం ఇంత చేస్తున్న అమ్మని అర్థం చేసుకోకుండా ఆ పరీక్షలో ఫెయిల్ అయిన తరువాత కోపంతో నిరాశతో నిండి పోయాడు. ఆ కోపంలో అమ్మతో ఇలా అన్నాడు.

“నువ్వు మంచి తల్లివి అయితే నా జీవితం కూడా బాగుండేది” అని కోపంగా అన్నాడు.

ఆ మాట విన్న అమ్మ రాము పై కోప పడకుండా, అతని చెయి పట్టుకొని ప్రేమతో ఇలా చెప్పింది.

“నేను సంపూర్ణంగా ఉండకపోవచ్చు బాబు. కాని నీ పై నా ప్రేమ సంపూర్ణమైనది. ప్రపంచం మొత్తం నిన్ను వదిలేసిన నేను మాత్రం నిన్ను ఎప్పటికి వదలను. ఎప్పటికి నీకు తోడుగా, అండగా ఉంటాను. నిన్ను నీవు నమ్మితే గొప్ప వ్యక్తిగా మారగలవు అని నాకు నమ్మకం ఉంది” అన్నది అమ్మ.

(పాద సూచి 1.శాస్త్రీయంగా చూస్తే పెరిగే శిశువు మాటలు నేర్చే ప్రయత్నంలో మొదటగా ‘అత్త’ అనే మాట పలుకుతుంది. పైన భావుకత కోసం ‘అమ్మ’ అనే పదాన్ని వాడటం జరిగింది.)




అమ్మ మాటలు రాము హృదయాన్ని తాకాయి. తొలిసారిగా తన తల్లి తన కోసం చేసిన త్యాగాలను, నిద్రలేని రాత్రులను, మౌనంగా భరించిన కష్టాలను అంతులేని ప్రేమను రాము గుర్తించాడు. పశ్చాత్తాపం ఇప్పటినుండి తన జీవితాన్ని మార్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఆ రోజు నుంచి రాము కష్టపడి చదవడం ప్రారంభించాడు. ఎప్పుడైనా నిరుత్సాహం కలిగితే అమ్మ మాటలను గుర్తు చేసుకొని కొత్త బలాన్ని పొందేవాడు. ఇలా కొన్ని సంవత్సరాల తరువాత రాము ఒక మంచి గౌరవమైన, విలువైన స్థాయికి ఎదిగాడు. ఒక గొప్ప వ్యక్తిగా మారాడు. ఒకసారి రాముని ఇంటర్వ్యూలో మీ విజయానికి కారణం ఏమిటి అని అడిగారు. అప్పుడు రాము చిరునవ్వుతో ఇలా అన్నాడు.

"నా విజయానికి కారణం నా తల్లి. నాకు నా పై నమ్మకం లేకపోయిన తను నా పై నమ్మకం పెట్టుకుంది. నాలో ధైర్యాన్ని నింపింది" అని ధీమాగా చెప్పాడు.

*ముగింపు*

"తల్లి గొప్పతనం మాటల్లో చెప్పలేనిది. ఆమె మౌనమైన త్యాగాల్లో, నిరంతర ప్రేమలో ఆ గొప్పతనం కనిపిస్తుంది. ఎంతమంది దేవతలు వున్నా కాని కంటికి కనిపించే దైవం అమ్మ. తల్లి ప్రేమ స్వచ్ఛమైనది. నిస్వార్థమైనది. అంతులేనిది. పిల్లల సంతోషం కోసం తన జీవితాన్ని తన కలల్ని, తన సుఖాలని త్యాగం చేస్తుంది. తల్లి కంటే గొప్పది ఈ సృష్టిలో ఏది లేదు. తల్లి పిల్లలకు మొదటి గురువు. బలమైన ఆధారం. బలమైన నమ్మకం. జీవితంలో అమ్మ గొప్ప వరం. ఈ భూమి మీద ఎవరి జీవితంలో అయితే అమ్మ ఉంటుందో వారు అదృష్టవంతులు.

***ఈ కథలో నీతి***

ఆలాంటి అమ్మను పూజించక పోయిన పర్వాలేదు, గౌరవించక పోయినా పర్వాలేదు కాని, ఆమెను బాధ పెట్టొద్దు. తల్లిని గౌరవించండి. తల్లి ప్రేమ మనతో ఉంటే ఆ దేవుడి దయ, కరుణ, చల్లని చూపు కూడా మనతో ఉన్నట్టే.

# జాతీయ పక్షుల దినోత్సవం




పరికించి చూడాలే గాని ప్రకృతి చాలా అందమైనది. అందులో జీవరాసి, నదులు, సెలయేళ్ళు, ఉదయ, సాయం సంధ్యలు చూసే కొద్దీ చూడాలనిపించే ప్రాకృతిక దృశ్యాలు. మనసుకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కలిగిస్తాయి. ధరణి గర్భం నుండి ఉబికిన అగ్ని పర్వతాలు కూడా అందంగానే కనిపిస్తాయి.

అందులో పక్షులు ప్రత్యేకమైనవి. రెక్కలు విప్పి ఆకాశంలో రివ్వున ఎగురుతూ ఉంటే చూడటానికి వేయి కళ్ళు చాలవు. రంగు రంగుల రెక్కలు, తీయటి కూతలు మనసుకు మోదాన్ని కలిగిస్తాయి. మానవ తప్పిదాలు కావచ్చు, ప్రకృతి ప్రకోపం కావచ్చు పక్షి జీవ రాశి ఉనికికి ప్రమాదం ఏర్పడి ఇప్పటికే అనేక పక్షి జాతులు అంతరించి పోయాయి. జీవ వైవిధ్యంలో ప్రాకృతిక సమతౌల్యతను కాపాడుకోడానికి పక్షి జాతులను కాపాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అందుకే ప్రభుత్వం పక్షులకు కూడా ఒక దినాన్ని ఏర్పాటు చేసింది. అందుకే జనవరి 5వ తేదీని జాతీయ పక్షుల దినోత్సవంగా ప్రకటించింది.

**బి.మహాలక్ష్మి(1st బి.కామ్.(CA))**

రాష్ట్రంలో అంతరించే పక్షి జాతుల్లో అనటం కంటే అంతరించిపోయింది అనుకున్న పరిస్థితుల్లో కేవలం ఒకే ఒక్క పక్షి మాత్రమే కనిపించి పక్షి ప్రేమికుల గుండెల్లో ఆశలు చిగురింపజేసిన పక్షి కలివి కోడి. అందులోనూ అది మన రాయల సీమలో భాగమైన లంకమల అభయారణ్యంలో కనిపించించడం మనకు గర్వకారణం.



**కలివి కోడి (జెర్డాన్స్ కోర్సర్)**

**కలివికోడి నేపథ్యం**

అత్యంత అరుదైన పక్షిజాతుల్లో ఒకటైన ఈ కలివికోడిని 1848 లో జెర్డాన్ అనే వ్యక్తి కనుగొన్నాడు. అందుకే దీనికి ఆంగ్లంలో జెర్డాన్స్ కోర్సర్ అని నామకరణం చేశారు. దీని శాస్త్రీయ నామం 'రినోప్టిలస్ బైటర్క్యేటస్'. భారత ప్రభుత్వపు అటవీ సంరక్షణ చట్టం 1972 క్రింద దీనిని సంరక్షిస్తున్నారు.

**నామ నేపథ్యం**


ఇది ఎక్కువగా కలివి చెట్టు(1) పొదలలో నివసిస్తుంది. అందుకే దీనిని కలివికోడి అని పిలిచారు. దీని పరిమాణం సాధారణ కోడిలో మూడవ వంతు ఉంటుంది. ఇది నేలమీద సంచరిస్తూ చేద పురుగులను, చిన్న కీటకాలను భుజిస్తూ జీవనం కొనసాగిస్తుంది. రెక్కలు విచ్చి పైకి ఎగరలేదు. అందువల్ల ఎక్కువగా వేటగాళ్ళ పాలవుతుంది. ఎగరలేక పోవడం కూడా ఇది అంతరించి పోవడానికి ఒక కారణంగా చెప్పుకుంటారు. కేవలం చెద పురుగులను, చిన్న కీటకాలను మాత్రమే తినడం వలన కూడా ఎండా కాలం దీనికి సరైన ఆహారం లభించక అంతరించే దశకు చేరుకొని ఉండవచ్చు.




**భారత ప్రభుత్వం కలివికోడి ఉనికిని చాటుతూ విడుదల చేసిన పోస్టల్ స్టాంప్**

**పక్షి శాస్త్రవేత్త సలీం చేతిలో ప్రాణం వదిలిన చివరి కలివికోడి?**

అంతరించి పోయింది అనుకున్న కలివికోడి ఉనికి ఎక్కడైనా లభిస్తుందేమోనని పక్షి శాశ్త్రవేత్త సలీం కోరిక మేరకు అటవీ అధికారులు కడప జిల్లా లంకమల అడవులు కలిగిన ప్రాంతాలలో దాని చిత్రాలు గల గోడ పత్రికలు అంటించారు. చాలా కాలం పాటు దాని ఉనికి లభించలేదు. ఒకానొక సమయంలో ఐతయ్య మేకల కాపరికి కలివికోడి లక్షణాలు గల పక్షి కనిపించడంతో దానిని బంధించి ఇంటికి తెచ్చి అటవీ అధికారులకు సమాచారం ఇచ్చాడు. దానిని కలివికోడిగా నిర్ధారించి సంతోషంతో ముంబాయిలో ఉన్న సలీం గారికి సమాచారం ఇచ్చారు. ఆయన ఆనందంతో హుటాహుటిన బయలుదేరి మూడు రోజులలో అట్లూరు



**పక్షి శాస్త్రవేత్త సలీం అలీ**

ప్రాంతానికి చేరుకున్నాడు. అప్పటికే ఆ పక్షి దిగులుతో మేత తినకుండా డస్సిపోయింది. సలీం గారు రాగానే ఐతయ్య ఆ పక్షిని ఆయన చేతిలో పెట్టాడు. ఆనందంతో ఆయన దానిని అపురూపంగా చేతిలోకి తీసుకున్నాడు. అప్పటికే మేత తినక కొన ఊపిరితో ఉన్న ఆ పక్షి సలీం గారి ముఖంలోకి చూస్తూ అలాగే ప్రాణం వదిలింది. దానితో ఒక్క సారిగా నివ్వెరపోయిన ఆయన ప్రాణం వదిలిన ఆ పక్షిని గుండెలకు హత్తుకుని చిన్న పిల్లాడిలా బోరున ఏడ్చాడు. ఆ దృశ్యం చూసేవారి మనసును ద్రవింపజేసింది. పక్షి ఉనికి లభించింది అనుకున్న తమకు, దొరికిన ఒక్క పక్షి చనిపోవడంతో ఆశలు వదులుకున్నారు.




ఎక్కడైనా మరల దీని ఉనికి లభిస్తే తనకు తెలియజేయమని చెప్పి ఆ పక్షిని జాగ్రత్తగా భద్రపరచుకుని ముంబాయిలో పక్షి మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచారు సలీం గారు. పక్షి ఉనికిని తెలియజేసినందుకు గాను ఐతయ్యకు అటవీశాఖలో ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు.

కలివికోడి జాతి అంతరించిపోయింది అనుకున్న తరుణంలో కొంతకాలానికి మరల దాని కాలి ముద్రలు కనిపించాయి. తిరిగి ఒకరోజు దాని ఉనికి బయటపడింది. ఈ విషయం సలీం కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడంతో లంకమల అరణ్య ప్రాంతాన్ని సుమారు 464.5 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం మేర కలివి కోడి అభయారణ్యంగా ప్రకటించింది. ప్రస్తుతం సుమారు రెండు వందల వరకు ఈ పక్షులు ఉండవచ్చని వాటి పాద ముద్రల ఆధారంగా అంచనా వేస్తున్నారు.

**తెలుగుగంగ ఉప కాలువను దారి మళ్లించిన కలివికోడి**

'తుట్టి పిచ్చుక ఏడు గాన్ల ఎద్దులను ఆపిందంట' అన్నది తెలుగు సామెత. ఈ సామెత కలివికోడికి అచ్చంగా సరిపోతుందేమో. ప్రభుత్వం తెలుగుగంగ ప్రాజెక్టు ప్రాజెక్టు పనుల్లో భాగంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జలాశయం భాగంగా నుండి తవ్వుతున్న ఉపకాలువలు, కలివికోడి, నివాసప్రాంతాల గుండా ఉపకాలువలు, పోతుండడంతో ఈ పక్షి ఉనికికి ప్రమాదం ఏర్పడింది. వీరబ్రహ్మంగారి మఠం సమీపంలో నిర్మించిన బ్రహ్మ సాగర్ నుండి బయలు దేరిన కుడి కాలువ లంకమల అభయారణ్యంలో సుమారు ముప్పై కిలోమీటర్ల మేర తవ్వారు. ఈ కాలువ కొనసాగితే ప్రపంచంలోనే అరుదైన ఈ పక్షి ఉనికికి ప్రమాదం ఏర్పడుతుందని అటవీ అధికారులు కాలువ గుత్తేదారుపై కేసు వేశారు. ఎన్నో రకాల రాజకీయ ఒత్తిడులు కూడా పనిచేయకపోవడంతో చివరికి వారు త్రవ్విన కాలువను పూడ్చివేసి దారిమళ్లించక తప్పలేదు. ఇందుకు బాధ్యులైన వారు శిక్షను కూడా అనుభవించారు.




(**పాదసూచి**: **1.కలివిచెట్టు:-** కవిలిచెట్టు చిట్టడవులలో కనిపించే ముళ్ళు కలిగిన చిన్న గుల్మం. ఇవి ఒక అడుగు ఎత్తు కలిగిన చిన్న పొదలుగా పెరుగుతాయి. వీటిలో చిట్టికలివి, వాన కలివి అనే రెండు రకాలు ఉంటాయి. ఎండాకాలానికి ముందుగా వీటికి కాయలు కాస్తాయి. చిట్టికలివి నేలమీద ఒక అడుగు ఎత్తు నాలుగైదు అడుగుల విస్తీర్ణంలో పరుచుకుంటుంది. మధ్యలో ఒక కొమ్మ నాలుగైదు అడుగుల ఎత్తు పెరుగుతుంది. దీనికి ఎక్కువగా నాలుగు మిల్లీమీటర్ల పరిమాణం కలిగిన చిన్న కాయలు కాస్తాయి. ఇవి పుల్లగా ఉండి జీర్ణ సంబంధ వ్యాధులకు బాగా పనిచేస్తాయి. వాన కలివి కాయలు అర ఇంచు పరిమాణంలో పెద్దగా ఉంటాయి. వీటి కాయలను చక్కెర పాకంలో ఊరబెట్టి కేకుల పైన, స్వీట్లలో, తీపి కిళ్ళీ లో ఉపయోగిస్తారు. కేకుల పైన ఎర్రగా గోళీకాయ పరిమాణంలో కనిపించే కాయ ఇదే.

కలివి చెట్టు సుమారు నాలుగైదు అంగుళాల చుట్టుకొలత పరిమాణంలో దృడమైన కలపను కలిగి ఉంటుంది. నెల్లూరు జిల్లా ఉదయగిరి ప్రాంతంలో వీటి కలపతో చేతివృత్తి చిన్నకారు పరిశ్రమగా గరిటెలు, అట్లకాడలు వంటి వంటింటి సామగ్రి తయారు చేస్తున్నారు. గతంలో ఒక్క కుటుంబం మాత్రమే ఈ సామాగ్రి తయారు చేస్తూ ఉండేది. ప్రస్తుతం యంత్ర సామగ్రి ఉపయోగించి వస్తువులు తయారు చేసి జాతీయ స్థాయిలో మార్కెట్ చేస్తున్నారు. డిల్లీలో జరిగిన చేతివృత్తుల తయారీ వస్తు ప్రదర్శనలో ప్రధాని చేతులమీదుగా అవార్డును కూడా గెలుచుకున్నది.)


# తొలి మహిళా గురువు సావిత్రిబాయి



కె.రమణి నవ్య
(బి.కామ్.(CA))

తొలి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సామాజిక సంస్కర్త మరియు మహిళా హక్కుల కోసం పోరాడిన మహనీయురాలు. ఆమె 1831 జనవరి 3న మహారాష్ట్రలోని నైగావ్ గ్రామంలో జన్మించారు. చిన్న వయసులోనే వివాహం జరిగింది. అయితే భర్త జ్యోతిరావు ఫూలే సహకారంతో ఆమె విద్యాభ్యాసం చేసి సమాజ మార్పు కోసం జీవితాన్ని అంకితం చేశారు.

1848 తో సంవత్సరంలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించడం ఆమె జీవితంలో గొప్ప ఘట్టం. ఆ కాలంలో ఛాందసవాదులు బాలికల విద్యను వ్యతిరేకించిన పరిస్థితుల్లో కూడా ఆమె ధైర్యంగా బడికి వెళ్లి **"విద్యే మహిళకు నిజమైన ఆయుధం"** అని బోధన కొనసాగించారు. సమాజంలో అపహాస్యం, అవమానాలు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. ఇది ఆమె ధైర్యానికి, సంకల్పానికి నిదర్శనం.




సావిత్రిబాయి పూలే మహిళల విద్యతో పాటు దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం కూడా కృషి చేశారు. ఒంటరి మహిళల పునర్వివాహానికి మద్దతు ఇచ్చారు. బాల్య వివాహాలను వ్యతిరేకించారు. మహిళలపై జరిగే అన్యాయాలను ఖండిస్తూ సమాజంలో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నించారు.

సావిత్రిబాయి పూలే కవితల్లో మహిళల బాధలు, అణచివేత, విద్యయొక్క ప్రాముఖ్యత స్పష్టంగా కనిపిస్తాయి. అజ్ఞానం నుండి విముక్తి పొందడానికి విద్యే మూలమని ఆమె తన కవితల ద్వారా "విద్య లేకపోతే జ్ఞానం లేదు. జ్ఞానం అభివృద్ధి వైపు నడిపిస్తుందని చాటి చెప్పారు.

1830 లో ఆమె రచించిన ప్రసిద్ధ కవితా సంకలనం "కావ్య పూరీ". ఈ కవితల్లో సామాజిక అసమానతలను ఖండిస్తూ, న్యాయ సమాజ నిర్మాణం కోసం పిలుపునిచ్చారు. ఆమె కవిగా చేసిన సేవలు భారత సాహిత్యం లో చిరస్థాయిగా నిలిచాయి. "సాహసం లేకుండా మార్పు రాదు అని పూలే తెలిపారు.




## సావిత్రి బాయి నినాదాలు

1. అజ్ఞానం మనిషిని బానిసగా మారుస్తుంది.
2. మహిళలు చదువుకుంటేనే సమాజం ముందుకు సాగుతుంది.
3. సమానత్వం లేని సమాజం నిజమైన సమాజం కాదు"
4. విద్య ద్వారా మాత్రమే అణచివేత నుంచి విముక్తి సాధ్యం.
5. ప్రతి బాలికకు చదువునే హక్కు ఉంది.

## మహిళల జీవితాల్లో వెలుగు నింపిన సావిత్రిబాయి అస్తమయం

సావిత్రిబాయి సమాజంలో మూఢనమ్మకాలను, కుల వివక్షను తీవ్రంగా వ్యతిరేకించారు. చదువు అందరికీ సమానంగా అందాలనే ఆలోచనను ఆమె ఆచరణలో పెట్టారు. ఆమె స్థాపించిన పాఠశాలల్లో కుల, మత భేదాలు లేకుండా విద్యనందించారు. ఇది ఆ కాలంలో విప్లవాత్మక ఆలోచనగా నిలిచింది. 1897 లో ప్లేగు వ్యాధిలో బాధపడుతున్న ఒక చిన్నారిని కాపాడే ప్రయత్నంలో సావిత్రాబాయి పూలే ప్రాణాలు కోల్పోయారు. ఆమె జీవితం త్యాగం, సేవ, ధైర్యానికి ప్రతీక. భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది.

# కిషోర బాలికా జీవితం- ఒక అవగాహన

(నేటి బాలిక – రేపటి నవ్య సమాజ నిర్మాత)



యస్. రజిత


1st BA(Economics)

స్త్రీ ని సమాజంలో ఆదిశక్తి గా భావిస్తారు. పురుషుని జీవితంలో స్త్రీ తల్లిగా, సోదరిగా, భార్యగా అనేక పాత్రలు పోషిస్తూ ఉంది. దేవతగా భావించే స్త్రీ జీవితం సమాజంలో అంత ఉన్నతంగా ఉందా? అని ప్రశ్నించుకుంటే అది ప్రశ్నగానే మిగిలిపోతుంది. పుస్తకాల్లో మనం చదివే ఆదర్శ భావాలకు విరుద్ధంగా సమాజంలో స్త్రీ పాత్ర కనిపిస్తూ ఉంది. మరి అలాంటి స్త్రీ ఎదుర్కొనే కొన్ని సమస్యలు అందులోనూ కిషోర బాలికల సమస్యల గురించి ఒకసారి పరిసీలిద్దాము.

## కిషోర బాలికలు ఎవరు?

సహజంగా 11 నుండి 18 సంవత్సరాలు వయసు కలిగిన ఆడపిల్లలను కిషోర బాలికలు అని నిర్వచించవచ్చు. దీనిని ఆంగ్లంలో 13 నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన బాల, బాలికలను టీనేజ్ అని పిలుస్తాము. మొత్తమ్మీద 11 నుండి 19 సంవత్సరాలు వయస్సు కలిగిన వారు అని చెప్పవచ్చు. ప్రభుత్వం 11 నుండి 18 సంవత్సరాలు వయస్సు కలిగిన స్త్రీలను కిషోర బాలికలుగా అభివర్ణించింది.

## కుటుంబంలో బాలికల స్థానం



తల్లికి కుటుంబంలో ఏ స్థానం ఉందో కూతురికి కూడా అదే స్థానం ఉంది. కొడుకు చేతికి అంది వస్తే తండ్రి బాధ్యతలు చేపడతాడో లేదో గాని కూతురు వయసుకు వస్తే మాత్రం తల్లి బాధ్యతలు చేపడుతుంది. "పనులన్నీ ఇక్కడే నేర్చుకోవాలి. రేపు మీ అత్తగారి దగ్గర మాట పడమంటావా అంటూ తల్లి అంటుంది. ఎదిగొచ్చిన పిల్లకి ఇంటి పనులు నేర్పే భాద్యత నీది కాదా అని తండ్రి తల్లిని నిందిస్తాడు. వాడు మగాడు ఇంటి పనులు వాడిచేత చేయిస్తావా. రేపు పెళ్ళయితే పెళ్ళాం చేత చేయించుకుంటాడులే అని కొడుకును సపోర్టు చేస్తారు తల్లిదండ్రులు. ఇవన్నీ పైకి కనిపించే సమస్యలు. మరి ఎవ్వరికీ చెప్పుకోలేని సమస్యలను వారు ఎలా ఎదుర్కొంటారు? ఆ సమస్యలు ఏమిటి?

## యవ్వనంలో కలిగే శారీరక మార్పులు – ఆందోళన

ప్రాకృతిక నియమానుసారం ప్రత్యుత్పత్తి దశకు చేరిన ప్రతి జీవిలో శారీరక మార్పులు చోటు చేసుకుంటాయి. అందులో మానవుడు మినహాయింపేమీకాదు. యవ్వనంలో కలిగే శారీరకమార్పులు బాలల కంటే బాలికలకే ఎక్కువ ఆందోళన కలిగిస్తాయి.



ఇలాంటి సమయాల్లో తల్లి ఈ విషయాల గురించి అవగాహన కలిగించి ధైర్యం నింపడం వలన పిల్లలలో ఆత్మ విశ్వాసాన్ని నింపినవారము అవుతాము. వారికి అర్థమయ్యేలా వివరించి చెబితే ఎలాంటి భయాందోళనలకు లోను కాకుండా ఉంటారు. మరి తల్లిదండ్రులకు, స్నేహితులకు కూడా చెప్పుకోలేని పరిస్థితులు ఎదురైతే అప్పుడు పరిస్థితి ఏమిటి? ఈ వయసులో సాధారణంగా బాలికలు ఎదుర్కొనే పరిస్థితులు ఏమిటి? వాటిని ఎలా అధిగమించాలి?

## యవ్వనంలో హార్మోన్ల ప్రభావం

యవ్వనంలో హార్మోన్ల ప్రభావం యువతపై ఎక్కువగా ఉండి తప్పుత్రోవ నడవడానికి కారణమౌతాయి. తమకు కలిగే భావాలు హార్మోన్ల ప్రభావం వలననే అని గ్రహిస్తే కొంతవరకు ఇలాంటి అవాంచిత పరిస్థితులను అరికట్టవచ్చు.

టెస్టోస్టిరాన్, ఈస్ట్రోజెన్, మరియు ప్రొజెస్టిరాన్ హార్మోన్లను సెక్స్ హార్మోన్లు అంటారు. ఇందులో టెస్టోస్టిరాన్ హార్మోన్ పురుషులలో testes ద్వారా ఉత్పత్తి చేయబడే హార్మోన్. ఈస్ట్రోజెన్, మరియు ప్రొజెస్టిరాన్ హార్మోన్లు ఆడవారిలో Ovaries ద్వారా ఉత్పత్తి చేయబడే హార్మోన్. ఇవి రక్తంలో ప్రయాణించి కణాల పెరుగుదల, ఎముకల సాంద్రత, లైంగిక కోరికలు కలుగుట వంటి అంశాలకు సంబంధించి మెదడు పై ప్రభావం చూపుతాయి.

కిషోర బాలికలు అవగాహనా లోపం వలన గాని, ఆకర్షణకు లోనుకావడం వలన గాని, మోసపోవడం వలన గాని ఎక్కువగా అవాంచిత గర్భధారణ పొందుతారు. ఇలాంటి సమయాల్లో దిక్కుతోచని స్థితుల్లో ఆత్మహత్యకు పాల్పడటం వంటి విపరీత నిర్ణయాలు తీసుకుంటారు. Prevention is better than cure అంటారు. ముందుగా సమస్య గురించి తెలుసుకొంటే పరిష్కారం గురించి ఆలోచించే అవసరం ఉండదు. ఆ విషయంపై ఒక అవగాహన.

## కిషోర బాలికల గర్భధారణపై అవగాహన

మన సమాజంలో బాలికలు సురక్షితంగా, ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగాలి. కానీ అనుకోని కొన్ని సందర్భాల్లో కిశోర వయసలోనే గర్భధారణ జరగడం, ఆ తర్వాత గర్భవిచ్ఛిత్తికి పాల్పడాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇది బాలికలు జీవితం పై తీవ్ర ప్రభావం చూపుతుంది. 18 ఏళ్ల లోపు వయస్సు గల బాలికకు గర్భం రావడం దానిని సురక్షితం కాని పద్ధతులలో తొలగించడం అనేది చాలా సున్నితమైన విషయం.

చిన్న వయసులో శరీరం పూర్తిగా ఎదగకపోవడం వల్ల గర్భ ధారణ బాలిక ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతుంది. అలాంటి పరిస్థితుల్లో గర్భవిచ్ఛిత్తి గురించి జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుంది. బాల్య వివాహాలు మరియు అనుకోని కొన్ని కారణాల వల్ల గర్భధారణ జరుగుతుంది. ఇది బాలికలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. తాము అవాంచిత గర్భం ధరించాము అని తెలియగానే తీవ్ర ఆందోళనకు గురవుతారు. కుటుంబం, సమాజంలో తమ కుటుంబం యొక్క పరువు గురించి ఆలోచిస్తారు.

అందుకే ఈ విషయం గురించి నిర్ణయం ఎక్కువగా బాలికలకు, వారి తల్లులకు అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్యం కలిగించాలి. ఇలాంటి సమయాల్లో భయపడకుండా ధైర్యంగా ఉండేటట్టు వారిని ఓదార్చాలి. వారికి యెంత ధైర్యాన్ని ఇస్తామో వారికి జీవితం పై అంత నమ్మకం కలిగించిన వారమవుతాము.

## బాలికల గర్భవిచ్చిత్తి వల్ల కలిగే ప్రభావాలు

బాలికల గర్భస్రావం శారీరకంగా మరియు మానసికంగా ప్రభావం చూపుతుంది. చిన్న వయసులో గర్భస్రావం చేయించుకుంటే శరీరం బలహీనపడే అవకాశం ఉంటుంది. ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఉంటుంది. మానసికంగా కూడా బాలికలు భయం, ఒత్తిడి, దిగులు వంటి భావనలకు లోనవుతారు. తమ వయసులో ఎదురవకూడని పరిస్థితులు ఎదుర్కోనడం వల్ల వారు మౌనంగా బాధపడతారు. ఇలాంటి పరిస్థితుల వల్ల బాలికల చదువుపై కూడా ప్రభావం చూపుతుంది. చదువు మధ్యలో ఆగిపోవడం, భవిష్యత్తు కలలు దూరమవడం జరుగుతుంది. ఇది వారి జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది.

## బాలికల గర్భ విచ్చిత్తి పట్ల అవగాహన

కిషోర బాలికలలో గర్భవిచ్చిత్తిని నివారించాలంటే అవగాహన అవసరం. బాలికలకు శరీర మార్పులు, ఆరోగ్యం గురించి సరైన సమాచారం ఇవ్వాలి. భయపడకుండా తమ సమస్యలను చెప్పుకునే వాతావరణం కల్పించాలి. బాల్య వివాహాలను పూర్తిగా ఆపాలి. వయసు పూర్తయ్యాకే పెళ్లి చేయడం ద్వారా చాలా సమస్యలను నివారించవచ్చు. ఏదైనా సమస్య ఎదురైతే తప్పకుండా కుటుంబం అండగా ఉండాలి. బాలికను నిందించకుండా, అర్థం చేసుకొని, సరైన వైద్య సహాయం తీసుకోవాలి. అక్రమ మార్గాలు కాకుండా సురక్షితమైన, చట్ట బద్ధమైన వైద్య సేవలను మాత్రమే ఆశ్రయించాలి.

## కిషోర బాలికల గర్భ విచ్చిత్తిలో కుటుంబం పాత్ర

కిషోర బాలికల గర్భవిచ్చిత్తి విషయంలో కుటుంబం ప్రాత్ర చాలా ముఖ్యమైనది. బాలికలు ఏ సమస్యలో ఉన్నా ముందుగా ఆమె కుటుంబ ఆశ్రయం కోరుకుంటుంది. కుటుంబ సభ్యులు భయపెట్ట కుండా కోప్పడకుండా, ఆమె సమస్యను ప్రశాంతంగా, సావదానంగా వినాలి. ఇలాంటి విషయాల పట్ల కొన్ని కుటుంబాల్లో పరువు, సమాజ భయం ఎక్కువగా ఉంటుంది. ఈ భయం వల్ల బాలికలు తమ సమస్యను దాచుకుంటారు. కానీ సమస్యను దాచడం వల్ల పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుంది. అందుకే కుటుంబం బాలికకు ధైర్యం ఇవ్వాలి. తల్లి దండ్రులు బాలిక ఆరోగ్యాన్ని ముందుగా చూసుకోవాలి. గర్భవిచ్చిత్తి అవసరమైతే, అది కేవలం అర్హత కలిగిన వైద్యుల సలహాతో, సురక్షితమైన ఆసుపత్రుల్లోనే చేయించాలి. కుటుంబ మద్దతు ఉంటే బాలిక మానసికంగా నిలబడగలుగుతుంది.

## ముగింపు

గర్భవిచ్చిత్తి అనేది గర్భంలో ఉన్న శిశువును కొన్ని కారణాల వల్ల తొలగించడం. ఇది చిన్న వయసులో తల్లీ, శిశువు ఆరోగ్యం కోసం లేదా ఇతర పరిస్థితుల కారణంగా జరుగుతుంది. కానీ ఎప్పుడూ పరిరక్షిత చట్టబద్ధమైన మార్గంలో మాత్రమే చేయించాలి. లోకజ్ఞానం లేని వయసులో ఒక ఆడపిల్ల ప్రెగ్నెంట్ అవ్వడం, పుట్టిన బిడ్డని ఏమి చెయ్యాలో తెలియక చెత్తకుండీలో, మురికి కాలువల్లో, చెరువుల్లో పడేయడం చేస్తుంటారు. దాని వల్ల అభం శుభం తెలియని ఒక బిడ్డను హత్య చేయడమో, అనాథను చేయడమో జరుగుతుంది. ఇది నైతిక చర్య కాదు.